క్లుప్తంగా

గ్రామాభివృద్ధే లక్ష్యం



అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న నిరంజన్‌గౌడ్

మొయినాబాద్‌రూరల్: గ్రామాభివృద్ధికి పారిశుద్ధ్యం ఎంతో ముఖ్యమని మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిరంజన్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని నక్కలపల్లిలో బుచ్చయ్య ఇంటి నుంచి సంగి మైసయ్య ఇంటి వరకు డ్రైనేజీ నిర్మాణం సొంత డబ్బులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామసభలో అండర్ డ్రైనేజీ సమస్య అధికంగా ఉందని ఆ గ్రామంలోని ఎస్సీ కాలనీ సభ్యులు కోరడంతో సొంత నిధులతో డ్రైనేజీ పనులను చేయిస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధే తమ ధ్యేయమని మన గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగళారం రాజు, మాజీ ఎంపీటీసీ రాములు, బుచ్చయ్య, ఎల్లయ్య, మల్లేష్, రాజు, లింగం, పవన్, శ్రీధర్ పాల్గొన్నారు.

కార్మిక సంఘాల సదస్సును జయప్రదం చేయండి

కొత్తూరు: శంషాబాద్ పట్టణంలో నేడు (మంగళవారం) నిర్వహించనున్న కార్మిక సంఘాల జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పానుగంటి పర్వతాలు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఆయా రంగాల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు యాజమాన్యాలు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్‌తో పాటు అన్ని రకాల సదుపాయాలను కల్పించాలని కోరారు.

ఘనంగా బోనాల వేడుక



నైవేద్యం సమర్పిస్తున్న రవియాదవ్, నేతలు

మొయినాబాద్‌రూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో బోనాల సంబరాలు అమ్మవారికి కల్లు ఘట్టం సాకలతో ముగిశాయి. ఈ సందర్భంగా సోమవారం హిమాయత్‌నగర్‌లో అమ్మవారికి అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదిగొండ రవియాదవ్ పాల్గొని నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో బోనాల కల్లు ఘట్టం ఉత్సవాలు ఎంతో సంబురంగా జరిగాయి. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అందరు కలిసిమెలిసి బోనాల ఉత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ శ్యామ్‌రావు, శాంతి యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, వార్డు సభ్యులు, మహేశ్, సతీష్‌గౌడ్, మాల యాదయ్య, నరేష్‌ముదిరాజ్, రాజేందర్, శ్రీకాంత్, కృష్ణ, రాజేందర్ పాల్గొన్నారు.

నవోదయకు సరస్వతీ శిశుమందిర్ విద్యార్థి ఎంపిక



కౌశిక్‌ను అభినందిస్తున్న శివలీల

షాద్‌నగర్‌రూరల్: పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థి కౌశిక్ నవోదయ పాఠశాలకు ఎంపికై నట్లు శిశుమందిర్ ప్రధానోపాధ్యాయురాలు శివలీల సోమవారం తెలిపారు. నవోదయ పాఠశాలకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో కౌశిక్ ఉత్తీర్ణత సాధించి ప్రవేశం పొందడం జరిగిందని తెలిపారు. విద్యార్థి కౌశిక్‌ను పాఠశాల కార్యదర్శులు నాగిళ్లకుమార్, విజయ్‌కుమార్, అధ్యక్షుడు సత్యనారాయణయాదవ్, వెంకటరమణ, పాఠశాల ఆచార్యుల బృందం అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత విద్యను అభ్యసించి అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

సర్పంచ్ స్వప్న

మొయినాబాద్ రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచ్ స్వప్న, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌన్ల అన్నారు. సోమవారం మండలంలోని నక్కలపల్లిలో స్నేహ సంఘం అధ్యక్షురాలు శ్రీలత ఆధ్వర్యంలో గ్రామ వార్షిక సభను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సంఘాల్లో పని చేస్తున్న మహిళలు ప్ర భుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. మనీ మేనేజ్‌మెంట్ అవగాహన గ్రామ సంఘాల సభ్యులకు ఎంతో అవసరమన్నారు. అనంతరం డ్వాక్రా మహిళా సంఘం భవనంలోకి అవసరమైన కార్పెట్లను నిరంజన్‌గౌడ్ అందజేశారు. మహిళా సంఘం సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, వీఓలు శిరీషా, మల్లేష్ పాల్గొన్నారు.

బాలలకు వరం.. బాలామృతం

- చిన్నారుల్లో పౌష్టికాహార లోపం నివారణ
- అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ



బాలామృతం ప్యాకెట్

షాబాద్: చిన్నారుల్లో పౌష్టికాహార లోపం నివారణకు అంగన్‌వాడీ ద్వారా ప్రభుత్వం బాలమృతం పంపిణీ చేస్తోంది. 7 నెలల నుంచి 3 ఏళ్లలోపు చిన్నారులకు ఇంటి వద్ద అందించాలనే ఉద్దేశంతో బాలామృతం పథకం తీసుకువచ్చింది. షాబాద్ మండలంలో 69 అంగన్‌వాడీ కేంద్రాలుండగా, 6ఏళ్లలోపు చిన్నారులు 1674 మంది, 776 గర్భిణులు, 277 బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ప్రతినెలా బాలామృతం ప్యాకెట్లు అందజేస్తున్నారు. బాలామృతం తినిపించడం వల్ల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల స్పష్టంగా కనిపిస్తోంది.

అంగన్‌వాడీల ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు

మాతా, శిశు ఆరోగ్యాలపై ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. గర్భిణులను గుర్తించి వారికి మధ్యాహ్నం ఒక పూట సంపూర్ణ ఆహారం, బాలింతలకు కూరగాయలతో కూడిన భోజనం, గుడ్డు, పాలు అందిస్తున్నారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులకు మధ్యాహ్న భోజనం, గుడ్లను ఇస్తున్నారు. ఐరన్, విటమిన్ మాత్రలు అందించి వారికి నెల నెలా వేయాల్సిన టీకాలను వైద్య సిబ్బంది క్రమం తప్పకుండా అందిస్తున్నారు. ప్రతి ఏటా తల్లిపాల వారోత్సవాలు, పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించి పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్నారు. పోషణ్ అభియాన్ కింద అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.



బాలామృతం అందజేస్తున్న మన్‌మర్రి అంగన్‌వాడీ టీచర్ గిరిజ

లాక్‌డౌన్‌లోనూ పథకం అమలు..

లాక్‌డౌన్ కారణంగా అంగన్‌వాడీ కేంద్రాలకు చిన్నారులు రాకపోయినప్పటికీ వారికి నెల నెలా కోడిగుడ్లు, బాలామృతాన్ని ఇళ్ల వద్దనే అందజేస్తుంది. దీనిని అందరూ వినియోగించుకోవాలని ఐసీడీఎస్ అధికారులు చెబుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



అంగన్‌వాడీల ద్వారా అందిస్తున్న సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలి. పౌష్టికాహారం అందించడంతో పాటు ఆరోగ్య సేవలందిస్తున్నాం. చిన్నారుల్లో పౌష్టికాహార లోపం నివారణకు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. – గిరిజ, అంగన్‌వాడీ టీచర్ మన్‌మర్రి

బాలామృతంతో సత్ఫలితాలు



అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు అందిస్తున్న బాలామృతంతో సత్ఫలితాలు వస్తున్నాయి. శారీరక, మానసిక ఎదుగుదల స్పష్టంగా కన్పిస్తుంది. చిన్నారులకు వీటిని తప్పకుండా అందించాలి.
– శోభారాణీ, సీడీపీఓ ప్రాజెక్ట్ అధికారి, చేవెళ్ల

రైతుల సంక్షేమమే ధ్యేయం



కొత్తూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కొత్తూరు: దేశంలో ఎక్కడా లేని విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. వ్యవసాయానికి కరెంట్ సరఫరాపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నందిగామ మండలకేంద్రంలోని రైతు వేదిక వద్ద నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మూడు పంటల నినాదం బీఆర్ఎస్ పార్టీ అవలంబిస్తుండగా మూడు గంటల విద్యుత్ నినాదాన్ని కాంగ్రెస్ అనుసరిస్తుందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో రైతులకు ఎక్కువ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రైతుబంధు, రైతుబీమా పథకాలతో రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వంపై విమర్శలు చేయడమే కాంగ్రెస్ పార్టీ పనిగా పెట్టుకుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు తగిన గుణపాఠం చెప్తారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ గణేష్, ఎంపీపీ ప్రియాంక, నాయకులు వెంకట్‌రెడ్డి, దేవేందర్‌యాదవ్, యాదగిరి, పద్మారెడ్డి, శ్రావన్, రాజు, నర్సింహ్మా, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కులవృత్తులను ఆదుకోవడమే లక్ష్యం

షాద్‌నగర్: కులవృత్తులను ఆదుకోవడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పేర్కొన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని అన్నారంలో సోమవారం లబ్ధిదారులకు రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయ్యాక కుల వృత్తులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. గొర్రెల పంపిణీ పథకం గొల్ల కురుమల జీవితాల్లో వెలుగులు నింపుతుందని చెప్పారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, నాయకులు లక్ష్మణ్ నాయక్, నారాయణ, రాములుగౌడ్, శ్రావణ్, బాలునాయక్, హన్యానాయక్ పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా



వార్డుల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

ఎమ్మెల్యే కాలె యాదయ్య

శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. మున్సిపల్ పరిధిలోని పలు వార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల మంత్రి కేటీఆర్ శంకర్‌పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 25కోట్లు నిధులు మంజూరు చేశారని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అండర్‌డ్రైనేజీ, సీసీరోడ్ల సమస్యలు లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మి, వైస్ చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, కౌన్సిలర్లు, చంద్రమౌళి, శ్రీనాథ్‌గౌడ్, రాధ, స్వేతపాండురంగారెడ్డి, ప్రవీణ్‌కుమార్, గోపాల్‌రెడ్డి, బాలకృష్ణ పాల్గొన్నారు.

మా గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటీలో కలపొద్దు



నినాదాలు చేస్తున్న గ్రామస్తులు

చేవెళ్ల: చేవెళ్ల మున్సిపాలిటీలో మా గ్రామాన్ని కలపొద్దని ఊరేళ్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామస్తులు, యువకులు సమావేశమై ఊరేళ్ల గ్రామాన్ని చేవెళ్ల మున్సిపాలిటీలో కలపాలనే సర్పంచ్, ఎంపీటీసీల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గ్రామస్తులంతా కలిసి తీర్మానం చేశారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజల అభిప్రాయాలను సేకరించి మెజార్టీ ప్రజలు మున్సిపాలిటీలో కలపొద్దు అని చెప్పారని అన్నారు. ప్రజలతో చర్చించకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం సరికాదని తెలిపారు. గ్రామ ఉప సర్పంచ్ విఠలయ్య, గ్రామస్తులు యాదయ్య, బీరప్ప, వెంకటేశ్‌ హనీఫ్‌ల ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయాన్ని సేకరించి నిర్ణయం తీసుకోవాలని కోరారు.

సర్పంచ్‌ను అరెస్టు చేయాలి

శంకర్‌పల్లి: కులం పేరుతో దూషించిన మల్కాపురం సర్పంచ్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీస్ జిల్లా కార్యదర్శి నర్సింలు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మల్కాపురంలో బోనాలు చూ సేందుకు వచ్చిన దళితుడిని కులంపేరుతో దూ షించి దాడి చేశారని ఆరోపించారు. సర్పంచ్‌ను వెంటనే పోలీసులు అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.

రైతురాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యం



కొందుర్గు: గ్రామస్తులతో మాట్లాడుతున్న శంకర్

పీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్

షాద్‌నగర్‌రూరల్: రైతురాజ్యం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని హాజిపల్లి, నేరళ్లచెరువు, కిషన్‌నగర్ గ్రామాల్లో కాంగ్రెస్‌పార్టీ బీసీ సెల్, ఎస్సీ సెల్ నూతన గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ హాజిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రామప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా నవీన్, శంకర్, ప్రధాన కార్యదర్శిగా సురేందర్‌గౌడ్, సహాయ కార్యదర్శులుగా వీరేశ్, నిరంజన్‌గౌడ్, కుమార్, రాజ, కోశాధికారిగా చెన్నయ్య, సహాయ కోశాధికారులుగా రామస్వామి, రాజు, మల్లేష్, గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నేరళ్లచెరువు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా భూపాల్‌యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సయ్యద్ జావెద్ అహ్మద్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, విష్ణు, జిలాని, ప్రధానక్యాదర్శిగా గోపాల్, సహాయ కార్యదర్శులుగా సయ్యద్‌సాదత్, ముస్తాక్, ముజామిల్, కోశాధికారిగా వినోద్, సహాయ కోశాధికారిగా శివ, సయ్యద్ అక్రం ఎన్నుకున్నారు. అలాగే కిషన్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లేష్, ఉపాధ్యక్షుడిగా రమేష్, ప్రధానకార్యదర్శిగా పెంటయ్య, కార్యదర్శిగా సత్త య్య, కోశాధికారిగా కాశీనాథ్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా అర్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా నర్సింలు, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కార్యదర్శిగా లింగం, కోశాధికారిగా జంగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులకు శంకర్ నియామక పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో బాల్‌రాజ్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, సుదర్శన్, బసప్ప, శ్రీశైలం, నవీన్, సత్యం పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం

కొందుర్గు: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దామని పీసీసీ ప్రధాన కార్యదర్శి శంకర్ అన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో సోమవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లిలో పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గతంలోఎన్నో పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రైతులకు ఉచిత కరెంట్, ఏకకాలంలో రుణమాఫీ అమలు చేశారని తెలిపారు. అనంతరం గ్రామంలో కాంగ్రెస్ కమిటీలను ఎన్నుకున్నారు. సమావేశంలో పురు షోత్తంరెడ్డి, రజిత, రవి, వెంకట్‌రాములు, శేఖర్,బాల్‌రాజ్, నర్సమ్మ, సత్తమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై పాదయాత్ర

పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు ప్రజా పోరాట పాదయాత్రను చేపట్టనున్నట్లు పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలోని ఈడెన్ ఫంక్షన్ హాల్‌లో పీవీఆర్ జాబ్‌మేళా ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. త్వరలో ప్రజా పోరాట యాత్ర పేరుతో పాదయాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో 45 రోజుల పాటు ఐదు వందల కిలోమీటర్ల మేర గ్రామ గ్రామాన పాదయాత్రను నిర్వహించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ భవిష్యత్తు ప్రణాళికను త్వరలో ప్రకటిస్తానని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. సమావేశంలో నాయకులు శ్రీవర్ధన్‌రెడ్డి, మిథున్‌రెడ్డి, అందెబాబయ్య, అశోక్‌గౌడ్ పాల్గొన్నారు.



విష్ణువర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

గోవులు సకల దేవతలతో సమానం



ఆవుకు పూజలు చేస్తున్న క్లబ్ సభ్యులు, భక్తులు

వాసవీ క్లబ్ అధ్యక్షుడు గార్లపాటి నవీన్‌కుమార్

షాద్‌నగర్‌రూరల్: గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించిన పుణ్యఫలం లభిస్తుందని వాసవీ క్లబ్ అధ్యక్షుడు నవీన్‌కుమార్ అన్నారు. అమావాస్యను పురస్కరించుకొని సోమవారం చౌడమ్మగుట్ట ఆంజనేయస్వామి దేవాలయ ఆవరణలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు గార్లపాటి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి హోమం, మహాశివునికి అభిషేకం వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం నవీన్‌కుమార్ మాట్లాడుతూ.. గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటారని చెప్పారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకొని భగవన్నామస్మరణ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వెంకటరమణ, వినోద్‌కుమార్, బాలరాజేష్, శ్రీనివాస్, నందకిషోర్, రామ్మోహన్, జగదీశ్వర్, నరేందర్, మహిళలు పాల్గొన్నారు.

ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



బస్సును ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ సత్యనారాయణ, తదితరులు

డిపో మేనేజర్ జీ.వీ సత్యనారాయణ

చేవెళ్ల: గ్రామాల్లో ప్రజలు ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలని మెహిదీపట్నం డిపో మేనేజర్ జీ.వీ సత్యనారాయణ అన్నారు. మండలంలోని రావులపల్లి, ముడిమ్యాల గ్రామాలకు మెహిదిపట్నం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును సోమవారం ప్రారంభించారు. ఈ బస్సు ఏర్పాటుకు ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి, రావులపల్లి సర్పంచ్ కేసారం శ్రీనివాస్‌లు డిపో అధికారుల సూచన మేరకు ముందుగానే రూ.50వేల ఖర్చుతో 1000 బస్సు పాసులు చేయించి బస్సు రోజుకు మూడు ట్రిపులు వచ్చేలా కృషి చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు బస్సుల్లో ప్రయాణం చేస్తేనే వాటిని సద్వినియోగం చేసుకున్నట్లు అవుతుందన్నారు. మెహిదిపట్నం నుంచి రావులపల్లి వయా ముడిమ్యాల మీదుగా 447 సీటీ బస్సు వస్తుందని చెప్పారు. తెల్లవారుజామున రైతులకోసం రావులపల్లి నుంచి బస్సు ప్రారంభమై ముడిమ్యాల మీదుగా మెహిదిపట్నం చేరుకుంటుందని, మళ్లీ వెంటనే ఉదయం 8.30గంటలకు గ్రామానికి వచ్చి విద్యార్థులు ,ఉద్యోగులు తీసుకెళ్తుందన్నారు. తిరిగి సాయంత్రం 6గంటలకు ఈ బస్సు వస్తుందని చెప్పారు. అలాగే, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలు, విద్యార్థుల సౌకర్యార్థం మెహిదిపట్నం బస్సు డిపోకు చెందిన బస్సు ట్రిపుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు. రోజు విద్యార్థులు, ఉద్యోగులు ఉదయం, సాయంత్రం సమయంలో వచ్చి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి డిపో అధికారులతో మాట్లాడి బస్సును ఏర్పాటుకు కృషి చేశామన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సత్యనారాయణ, విలేజ్ బస్సు ఆఫీసర్ రమేష్, రవీందర్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సూర్యపేట స్వరూ ప, మాజీ సర్పంచ్ ప్రభాకర్, నాయకులు, వార్డు సభ్యులు జైపాల్‌రెడ్డి, దర్శన్, మాధవ్‌రెడ్డి, జంగారెడ్డి, శంకర్, యాదగిరి, లక్ష్మయ్య, కృష్ణారెడ్డి, హన్మంత్‌రెడ్డి, రాంచంద్రయ్య, మోహన్‌రెడ్డి, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



షాద్‌నగర్: కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

కేశంపేట: జీపీ కార్మికులు రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. సోమవారం వీరి సమ్మె 12రోజుకు చేరింది. న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో రాంచందర్, రవి, రోశయ్య, పరేషా, జంగయ్య, రవికుమార్, యాదయ్య, పద్మ, యాదమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

షాద్‌నగర్: తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం గ్రామ పంచాయతీ కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు చేపట్టిన సమ్మె 12వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా షాద్‌నగర్ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సమ్మె శిబిరానికి విచ్చేసి కార్మికులకు మద్దతు తెలిపారు. అనంతరం సంఘం అధ్యక్షుడు జంగయ్య మాట్లాడుతూ.. జీపీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. చాలీ చాలని వేతనాలు తీసుకుంటూ దుర్భరమైన జీవనం అనుభవిస్తున్నారని మండిపడ్డారు. కార్మికులతో ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకోవడం సరికాదన్నారు. కార్యక్రమంలో కార్మికులు సురేష్, యాదయ్య, జంగమ్మ, కృష్ణయ్య, చంద్రమ్మ, కమలమ్మ, భాగ్యమ్మ, రాజు, చెన్నయ్య, నర్సింలు, జంగమ్మ, సిద్ధమ్మ, మోహన్, రవి, పార్వతమ్మ, లక్ష్మమ్మ, మైసమ్మ, మాణిక్యం పద్మమ్మ, దేవమ్మ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

షాబాద్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్కు ప్రకాష్ కారత్ పేర్కొన్నారు. సమ్మెకు కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కారత్ పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులు ప్రజలను ఆరోగ్యంగా ఉంచడం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసి పని చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్య పరిష్కరించాలని తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, గ్రామ పంచాయతీ యూనియన్ కార్యదర్శి నరసింహా, గ్రామ పంచాయతీ కార్మికులు తదితరులున్నారు.

12వ రోజు కార్మికుల సమ్మె

కొందుర్గు: జీపీ కార్మికుల సమ్మె సోమవారం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సీఐటీయూ కొందుర్గు మండల కార్యదర్శి రాయికంటి గోపాల్ సమ్మెలో పాల్గొని కార్మికులకు మద్దతు పలికారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మంగళవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడం జరుగుతుందని, అన్ని గ్రామాల పంచాయతీ కార్మికులు హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు నర్సమ్మ, వీరేశ్ శంకర్‌నాయక్, బసప్ప, రమేష్, ఈదమ్మ, మంజుల, ప్రమీల, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



షాబాద్: సమ్మెకు మద్దతు తెలుపుతున్న ప్రకాష్‌కారత్



కొందుర్గు: కార్మికుల సమస్యలపై మాట్లాడుతున్న గోపాల్



కేశంపేట: సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు